# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
& **చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 315 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 28 -12 -2024 | వెల : .రూ. 5.00




# 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

- ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా
- నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్

**హైదరాబాద్,డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే -మిగతా 2 లో



# మన్మోహన్ సింగ్ కు ప్రముఖుల నివాళి

## ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి

- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం



**న్యూఢిల్లీ,డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు -మిగతా 2 లో



# న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

**హైదరాబాద్,**

కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం -మిగతా 2 లో

# మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

వారంపాటు రాజకీయకార్యకలాపలకు దూరం
పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి



**హైదరాబాద్,**

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో -మిగతా 2 లో

# మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం



- తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం
- రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కేసీఆర్ ప్రకటన
- మన్మోహన్ అంత్యక్రియల్లో బీఆర్ఎస్ నేతలు
- ఘనంగా నివాళి అర్పించనున్న కేటీఆర్ బృందం
- కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం

**హైదరాబాద్, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత -మిగతా 2 లో



# మన్మోహన్‌కు రేవంత్ నివాళి

-పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి

**న్యూఢిల్లీ,**

మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, -మిగతా 2 లో



# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

- సోమవారానికి వాయిదా వేసిన కోర్టు
- వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

**హైదరాబాద్డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు -మిగతా 2 లో

# మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు




- సమాచారహక్కు చట్టం...ఉపాధి హామి
- విశిష్ట గుర్తింపు కార్డు ఆధార్‌కు శ్రీకారం

**డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) న్యూఢిల్లీ,**

మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు -మిగతా 2 లో

# మన్మోహన్ సింగ్‌కు ప్రముఖుల నివాళి

(మొదటి తరువాయి)

ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళు లర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి



దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

(మొదటి తరువాయి)

ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

(మొదటి తరువాయి)

సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

# మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు

(మొదటి తరువాయి)

2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

## 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

(మొదటి తరువాయి)

హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

(మొదటి తరువాయి)

అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఎ÷-లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ÷ల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!! అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

(మొదటి తరువాయి)

మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

(మొదటి తరువాయి)

ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భాం÷-రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు.

## తెలుగు పంచాంగం 28/12/2024, శనివారం

**సమయ సమాచారం:**
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:46
**తిథి:**
కృష్ణ పక్ష త్రయోదశి
ప్రారంభం: డిసెంబర్ 28 రాత్రి 2:38
ముగింపు: డిసెంబర్ 29 తెల్లవారు జామున 4:25
**నక్షత్రం:**
అనూరాధ: డిసెంబర్ 28 రాత్రి 10:30 వరకు
జ్యేష్ఠ: డిసెంబర్ 28 రాత్రి 10:30 నుండి డిసెంబర్ 29 రాత్రి 12:37 వరకు
**శుభ సమయాలు:**
అమృతకాలం: మధ్యాహ్నం 12:02 నుండి 1:47 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 5:13 నుండి 6:01 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:54 నుండి 12:38 వరకు
**అశుభ సమయాలు:**
రాహు కాలం: ఉదయం 9:30 నుండి 10:50 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:34 నుండి 2:55 వరకు
దుర్మూహూర్తం:
ఉదయం 6:50 నుండి 7:34 వరకు
సాయంత్రం 4:18 నుండి 5:02 వరకు
వర్జ్యం: సాయంత్రం 4:23 నుండి 6:09 వరకు

# వినియోగదారుల రక్షణకు ప్రభుత్వం కీలక చర్యలు..

## -ఏఐ ద్వారా మోసాలకు అడ్డుకట్ట



**హైదరాబాద్, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సంచలనాలు సృష్టిస్తుండటంతో, భారతదేశ ప్రభుత్వం వినియోగదారులను ఈ-కామర్స్ మోసాల నుంచి రక్షించడానికి కీలక చర్యలు చేపట్టింది. ఏఐ టూల్స్ ద్వారా మోసాలకు అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది.
ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఇటీవల ప్రకటించిన రక్షణ చర్యలతో వినియోగదారుల రక్షణను బలోపేతం చేయడం జరుగుతోంది. ఈ క్రమంలో, ఏఐ టూల్స్ ద్వారా హెల్ప్‌లైన్, మోసపూరిత మార్కెటింగ్ పద్ధతులను గుర్తించే సాధనాలు అభివృద్ధి చేయడం జరిగింది. ప్రధాన ఈ-కామర్స్ కంపెనీలు ఈ చర్యలను తీసుకున్నాయి. ఏఐ ఎనేబుల్డ్ నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్, ఈ-మ్యాప్ పోర్టల్, జాగో గ్రాహక్ జాగో మొబైల్ అప్లికేషన్ వంటి వినియోగదారుల రక్షణ చర్యలను ప్రభుత్వం రూపొందించింది. ప్రముఖ కంపెనీలైన రిలయన్స్ రిటైల్, టాటా సన్స్, జొమాటోతో సహా ప్రముఖ ప్లాట్‌ఫారమ్‌లు ఈ భద్రతా చర్యలను తమ యాప్స్‌లో అందిస్తున్నాయని తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమంలో మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, "వినియోగదారుల వివాదాల పరిష్కారంలో గణనీయమైన పురోగతి సాధించాము" అని పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి-నవంబర్ మధ్య జాతీయ కమిషన్‌లో దాఖలైన 3,628 కేసులలో 6,587 కేసులను త్రీ-టైర్ వినియోగదారుల కోర్టు వ్యవస్థ ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. సరోగేట్ ప్రకటనలను నియంత్రించేందుకు వినియోగదారుల రక్షణ అథారిటీ (సీపీపీఏ) కొత్త మార్గదర్శకాలను రూపొందించడం, నిబంధనలను పాటించని 13 కంపెనీలకు నోటీసులు జారీ చేయడం జరిగింది. "వినియోగదారుల రక్షణే ముఖ్యమని" మంత్రి వివరించారు. 'పెరుగుతున్న ఈ-కామర్స్ కొనుగోళ్లు ప్రజలను ఆకర్షిస్తున్నప్పటికీ, వినియోగదారుల భద్రత, మోసాలకు అడ్డుకట్ట వేయడమే తమ లక్ష్యం" అని మంత్రి జోషి పేర్కొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**యాచారం,డిసెంబర్ 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని దళిత కుటుంబానికి చెందిన కంబాలపల్లి జంగయ్య మృతి చెందారు . సమాచారం తెలుసుకున్న యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భట్టు శ్రీనివాస్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి, పరామర్శించి ఓదార్చారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దశదినకర్మకు 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జంగయ్య చాలా మంచివారని వారు మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ దేరంగుల శివలింగం సపావాట్ కిషన్ నాయక్ మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

## -షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నేడు షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పట్టణ ముఖ్య కూడలిలో మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. 'దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని," వీర్లపల్లి శంకర్ కొనియాడారు. "90వ దశకంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నత నాయకుడు మన్మోహన్ సింగ్," అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు చెంది తిరుపతి రెడ్డి, కృష్ణ రెడ్డి, రఘునాయక్, ఇబ్రహీం, శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి యాధిగిరి యాదవ్, జృమద్ ఖాన్, శ్రీశైలం గౌడ్, బాలరాజ్ గౌడ్, ఖదీర్ గోరి, అందే మోహన్ స్వామి, ముబారక్ అలీ ఖాన్, కొప్పునూరి ప్రవీణ్, కె కె కృష్ణ, అక్రమ్, శ్రీహరి, ఖదీర్, సందీప్ గౌడ్, మాధువులు యాదవ్, రాజేష్ గౌడ్ స్వామి, మన్నే రవి స్వామి, రాఘవేందర్ గౌడ్, శేఖర్ ఆగిర్ శేఖర్ గుప్తా, కరుణాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస వైభవం



**తుక్కుగూడ, డిసెంబరు 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫ్యాబ్ సిటీలో వెలసిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి స్వయంభూ దేవస్థానంలో ధనుర్మాస వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడుతున్నాయి. తిరుప్పావై సేవా కాలంకు అనుగుణంగా భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ ప్రత్యేక కార్యక్రమాలు అనువంశిక ధర్మకర్తలు శేషం జగన్నాథాచార్యులు, శేషం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఆలయంలో నిత్యం పూజలు, సేవలు, వేద పారాయణాలు, తిరుప్పావై గానం వంటి కార్యక్రమాలకు భక్తులు స్వామి దర్శనానికి తరలివస్తున్నారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై, తమ ఆధ్యాత్మిక భావనలను పూజా కార్యక్రమాల ద్వారా వ్యక్తపరుస్తున్నారు. ఆలయ పరిసరాలు భక్తి భావంతో నిండిన వాతావరణాన్ని సృష్టించాయి. తిరుప్పావై పారాయణం, స్వామివారి ప్రత్యేక అలంకార సేవ, వేద మంత్రోచ్చారణలతో సంప్రదాయ పూజలు నిర్వహిస్తున్నారు.ధనుర్మాసానికి సంబంధించి సేవలు మరియు ప్రత్యేక పూజలు రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతాయి.

# ఘనంగా ఫార్చ్యూన్ కార్నర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



**షాద్ నగర్, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫార్చ్యూన్ కార్నర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంచి రుచికరమైన నాణ్యమైన భోజనం ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం జడ్చర్ల రోడ్ లో సాయిబాబా గుడి దగ్గర పద్మావతి కన్వెన్షన్ పక్కన మొహమ్మద్ హైదర్ గోరి కు చెందిన ఫార్చ్యూన్ కార్నర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆహార పదార్థాలు శ్రేష్ఠమైన, నాణ్యమైన వస్తువులనే వాడాలని యాజమాన్యానికి సూచించారు. ఆహార పదార్థాల విషయంలో ఎంతో శ్రద్ధగా ఉండాలని, ప్రజలకు ఆరోగ్య ప్రదమైన భోజన పదార్థాలను అందించాలని" అన్నారు. అనంతరం, ఎమ్మెల్యే రెస్టారెంట్ లో టిఫిన్ చేసి, "ఎంతో బాగుంది" అని కొనియాడారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములనర్వలో వేణుగోపాల స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి



**వేములనర్వ, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వేములనర్వలో వేణుగోపాల స్వామి దర్శనం కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. గుట్ట బండ్లు తిరిగే కార్యక్రమంలో టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనురాధ పర్వత్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, తలసాని వెంకట్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, మంజుల మల్లేష్, ఆంజనేయులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, నాగిళ్ల వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు చిర్ర రాజు, చిన్న నర్సింలు, చంద్రయ్య, అశోక్ రెడ్డి, జంగయ్య, తాండ్ర నరేందర్ రెడ్డి, అబ్బీ శ్రీను, అబ్బీ రవి, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్ సంతాపం



**కల్వకుర్తి, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్, "యావత్ భారతదేశానికి, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు," అని అన్నారు. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రి కూడా పనిచేశారు. ఆర్థిక విప్లవం తీసుకురావడంలో ఆయన అందవేసిన చెయ్యి. దివాలా దశ లో ఉన్న మన దేశాన్ని ఆర్థిక సంస్కరణలతో ఒక కొలిక్కి తీసుకువచ్చారు. "ఆయనకు మన దేశం పట్ల ఉన్న ప్రేమ, భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన వ్యక్తి సంస్కరణ రూపకర్త," అని బాలాజీ సింగ్ అన్నారు. "ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువరానివి. ఉపాధి హామీ పథకం కూడా డాక్టర్ మన్మోహన్ సింగ్ సంస్కరణ వల్లే ప్రవేశపెట్టడం జరిగింది," అని బాలాజీ సింగ్ అన్నారు. సమాచార హక్కు చట్టం కూడా ఆయన హయంలోనే అమల్లోకి వచ్చింది అని ఆయన గుర్తచేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విలేఖరికి ఆర్థిక సాయం అందచేసిన జూపల్లి భాస్కరరావు

**వెల్దండ, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని నీలగిరి ఎక్స్‌ప్రెస్ విలేఖరి రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయాన్ని తెలుసుకున్న సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు స్పందించి మానవతా తృపథంతో ఆర్థిక సాయం అందించారు. ఈ విషయాన్ని తన అనుచరులు రాముల్ యాదవ్, ఎండి సిరాజ్, ఎర్రవెల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్ కలిసి జూపల్లి భాస్కరరావు దృష్టికి తీసుకెళ్లారు. సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు, రిపోర్టర్‌కు పది వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వెల్దండ బిఆర్ఎస్ కార్యకర్తల సమక్షంలో సామ దశరథం కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దశరథం మాట్లాడుతూ, "వెల్దండ



మండల సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావుకు మరియు బిఆర్ఎస్ కార్యకర్తలకు మా కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ ప్రభాకర్, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి, ఎర్రవెల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్, మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజ్, వెల్దండ మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిల్ యాదగిరి, మాచర్ల మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, రవి, ప్రభాకర్, శేఖర్, నాగయ్య, భాస్కరరావు, సైదులు, అక్షర గళం రిపోర్టర్ దాసరి లింగం, జూపల్లి భాస్కరరావు యువసేన చారగొండ మండల అధ్యక్షుడు ఎండి సిరాజ్, సత్య హరిచంద్ర ఫౌండేషన్ అధ్యక్షుడు రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ గారికి ఘన నివాళులు అర్పించిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

**తలకొండపల్లి, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటు అని తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. మన్మోహన్ సింగ్ కి అశ్రునివాళి అర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడు మన్మోహన్ సింగ్. పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ ఆనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డ. భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పాటు జరిగింది. మిత భాషిగా, అత్యంత సౌమ్యుడుగా, జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థిత ప్రజ్ఞత



కలిగిన నేతగా, భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు గొప్పవి," అని వారు కొనియాడారు. 1932 సెప్టెంబర్ 26న అవిభక్త భారత్‌లోని పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ ఒకరు. 1991 నుంచి 1996 వరకు పీవీకేబినెట్‌లో ఆర్థికమంత్రిగా సేవలు అందించారు. ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ పేరు పొందారు. 1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు పెట్టారు అని నాయకులు గుర్తు చేసుకున్నారు.

# ధ్యాన ప్రచారం కోసం ఉద్యోగాన్ని వదలేసిన పత్రీజీ





- పత్రీజీ బోధనలతో మాంసాహారం నుంచి శాకాహారిగా మారా
- ధ్యాన మహాయాగంలో మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్
- విశ్వమంతా పరమాత్మ వ్యాపించి ఉన్నాడు
- పిఠాధిపతి శ్రీరాజరాజేశ్వర నంద ఆనాపాన సతిని అర్థమయ్యేలా బోధించిన పత్రీజీ వసుదైక ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరం నాగేంద్ర
- ధ్యాన మహసభలో పాల్గొన్న విశాఖ ఎంపీ భరత్




**కద్తాల్, డిసెంబర్ 27,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచంలో శాంతి కోసం పత్రీజీ తాను చేస్తున్న ఉద్యోగాన్ని వదలేసి విశేషంగా కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కద్తాల్ మండలం జెడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ తో కలసి పాల్గొని మాట్లాడుతూ తాను 1999 సంవత్సరంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాయని, గతంలో మాంసాహారిగా ఉన్న తాను పత్రీజీ బోధనలతో శాకాహారిగా మారానని తెలియజేసారు. అందిరికీ ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, జ్ఞానాన్ని పంచుతూ మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం అత్యంత వైభవంగా జరుగుతోంది. యాగంలో 7వ రోజు శుక్రవారం యోగా, వేదపఠనం, సంగీత నాధ ధ్యానం కార్యక్రమాలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. యోగా నిపుణులు వెంకటేశ్



యోగా ఆసనాలు, ప్రాణాయణం, ముద్రలు గురించి ధ్యానులకు చక్కటి అవగాహన కల్పించారు. వేదపఠనం నిర్వహించిన చైతన్య, మాస్టర్ తేజాలు ధ్యానులకు వేద జ్ఞానాన్ని అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ భరత్ పాల్గొని ప్రసంగించారు అనంతరం అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. మరోవైపు సంగీత నాధ ధ్యానం కార్యక్రమం ధ్యానులను విశేషంగా అలరిస్తుంది. బ్రహ్మర్షి పత్రీజీ, స్వర్ణమాల పత్రీ అందించిన వీడియా సందేశాలు, ధ్యానులను అధ్భుతమైన జ్ఞానాన్ని అందించాయి. ట్రూత్ ఫర్ యూత్ అనే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, మోటివేషనల్ స్పీకర్లు పాల్గొని తమ సందేశాల ద్వారా యువతలో స్పూర్తిని కలిగిస్తున్నారు. వసుదైక ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరం నాగేంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యువతకు అధ్భుతమైన జ్ఞానం లభిస్తుందని తెలిపారు. బుద్దుడు బోధించిన ఆనసానసతి ధ్యానాన్ని పత్రీజీ అందిరికీ అర్థమయ్యే విధంగా బోధించారని తెలిపారు. ధ్యానంతో సకల సమస్యలకు పరిష్కారం ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు హనుమంత రాజు, నిర్మలా దేవి, సాంబశివరావు, శ్రీరామ్ గోపాల్, రాంబాబు, బాలకృష్ణ, లక్ష్మీ ,మాధవి, దామోదర్, సాగర్, మహేందర్ రెడ్డి , పిరమిడ్ మాస్టర్స్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన నేత మన్మోహన్ సింగ్



**హైదరాబాద్, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. 'భారత దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యులలో ఒకరు మన్మోహన్ సింగ్. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, యూజీసీ ఛైర్మన్ గా విశిష్ట సేవలందించిన ఆయన, ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి," అని పవన్ కళ్యాణ్ కొనియాడారు "శ్రీ మన్మోహన్ సింగ్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను," అని తెలిపారు.

## పాన్ 2.0 వెర్షన్ పై స్పష్టత ఇచ్చిన కేంద్రం




**న్యూఢిల్లీ, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
2017-18 ఆర్థిక సంవత్సరంలో పాన్‌కార్డులలో ప్రభుత్వం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. డైనమిక్ క్యూఆర్ కోడ్ ద్వారా పాన్ కార్డు సవరించబడుతోంది. ఈ కొత్త వెర్షన్ వల్ల పాన్‌కార్డు డేటా బేస్ ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతోంది. ఇప్పటికే కార్డులున్న పాన్ హెూల్డర్లు ప్రస్తుత పాన్ 1.0 సిస్టమ్ లేదా అప్గ్రేడ్ చేసిన పాన్ 2.0 కింద డైనమిక్ క్యూఆర్ కోడ్లతో కొత్త కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**వెల్దండ, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ మంద గళ్ళ అంజయ్య తల్లి లక్ష్మమ్మ నిన్న సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి పూలమాలతో నివాళు లర్పించారు. జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, "లక్ష్మమ్మ ఆదర్శవంతమైన మహిళ. ఆమె సేవలను మరువలేము" అని అన్నారు. కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిల్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి, వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, యువ నాయకుడు పోలే అశోకు, సహదేవ మధుసూదన్ రెడ్డి, తిరుపతయ్య, చంద్రయ్య, కొండల్, బచ్చన్న, శివ, మహేష్, నారాయణ, శ్యామలయ్య తదితర బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## షేక్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్వర్యంలో మన్మోహన్ సింగ్ కు సంతాపం...

**హైదరాబాద్, డిసెంబర్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి చెందడం చాలా బాధాకరం. ఆయన నాయకత్వం, వివేకం, దేశానికి చేసిన అమూల్యమైన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం. ఈ క్లిష్ట సమయంలో, మేము అతని కుటుంబ సభ్యులకు మరియు ప్రియమైనవారికి మా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. షేక్‌పేట డివిజన్ ??కాంగ్రెస్ అధ్యక్షుడు డి.సత్యనారాయణ, లింగం, ఎం. అశోక్‌నీ, గీత, మక్బూల్, దయానంద్, బాలు, రఘు, బాస్కర్ నివాళులర్పించి ఆయన స్మారకార్థం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# కడ్తాల్ పాలశీతల కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, డిసెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కడ్తాల్ మండల కేంద్రంలో ఉన్న విజయ పాలశీతల కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విజయ పాలశీతల కేంద్రంలో ఉన్న సమస్యలు, పాల యొక్క న్యాణత గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రంలో ఉన్న విజయ పాలశీతల కేంద్రం అటు రాష్ట్రంలో ఇటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అత్యధిక పాలు కేంద్రానికి వస్తాయన్నారు. ఈ యొక్క విజయ మిల్క్ డైరీలో ఉన్న సమస్యలు అన్నిటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అదేవిధంగా మిల్క్ డైరీలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలను గురించి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతానని అన్నారు. ఈ కేంద్రానికి పాలు పోసే పాడి రైతులకు వారికి సంబంధించిన ప్రోత్సాహకాల గురించి కూడా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతానని అన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు కొన్ని రోజుల క్రితం అకౌంట్లో పడ్డాయని అదేవిధంగా ఇంకా పెండింగ్లో ఉన్న బిల్లులని త్వరలోనే అందరి బ్యాంకు ఖాతాలో పడతాయని అన్నారు. డైరీ ఉద్యోగులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమర్థవంతంగా పనిచేయాలని అదేవిధంగా ఈ యొక్క పాల కేంద్రాన్ని పరిశుభ్రతతో పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు



భాస్కర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాలాల్ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల పోతుగంటి అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రామచందర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ ఇమ్రాన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోసు రవి, టౌన్ అధ్యక్షుడు భాను కిరణ్ నాయకులు జాంగిర్ బాబా, జాంగిర్ అలి, మలే మల్లేష్ గౌడ్, జాంగిర్ బాబా, సత్యం యాదవ్, యాదగిరి రెడ్డి, యాదయ్య గౌడ్, చందోజీ, తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి పై టీఎస్ యూటీఎఫ్ సంతాపం.



మంచాల, డిసెంబర్27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారత మాజీ ప్రధాన మంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూప శిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో కన్ను మూయడం ఎంతో భాదకరమని టీఎస్ యూటీఎఫ్ మంచాల మండల అధ్యక్షుడు ఎం. డి. అజ్మత్ ఖాన్ తన సంతాపాన్ని తెలియజేసారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త అని మరియు ఆయన భారత దేశానికి ఆర్థిక మంత్రిగా, ప్రధాన మంత్రిగా పని చేసి భారత దేశ కీర్తి, ప్రతిష్టలను ప్రపంచం నలుమూలలకు విస్తరింప జేశారని ఆయన కొనియాడారు. దేశం గర్వించదగిన బిడ్డల్లో మన్మోహన్ సింగ్ ఒకరు అని ఆయన అన్నారు. ఈ సమా వేశంలో మండల ప్రధాన కార్యదర్శి తుల్జారం, ఉపాధ్యక్షులు మండల యాదయ్య, శ్రీమతి శ్యామల, కోశాధికారి ప్రభు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మోహన్ గౌడ్, జిల్లా నాయకులు మోతీలాల్, వెంకట్ నరసయ్య, సుధాకర్ ఉన్నారు.

# వేములవాడలో తెలంగాణ బీసీ సాధికారిక సంఘం రెండవ కార్యాలయం ప్రారంభం





వేములవాడ, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ రాష్ట్ర బీసీ సాధికారిక సంఘం రాష్ట్ర రెండవ కార్యాలయం పాత కరీంనగర్ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవం వేములవాడలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ సాధికారిక సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లెపల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మహిళా బీసీ సాధికార సంఘం ఉపాధ్యక్షులు చలపతిరావు, గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు మరియు బీసీ సాధికారత సంఘం జిహెచ్ఎంసి రాష్ట్ర అధ్యక్షురాలు అంజలి, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ "మా" మూవీ ఆర్టిస్ట్ అధ్యక్షులు మరియు ప్రముఖ హీరో ఆవుల కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సాధికారత సంఘం ప్రధాన కార్యదర్శి జల్లెపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "తెలంగాణలో బీసీ రాజ్యాధికారం లోకి రావాలంటే బీసీ కులాలు ఒక్క తాటిపైకి రావాలని, ఒక ఉద్యమాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. బీసీలంతా ఏకమై ఎస్సీ ఎస్టీ బహుజనులతో కలిపి దాదాపు 90% చట్టసభల్లో మన స్థానాలు ఉండాలి. పెంచుకున్నప్పుడే రాజ్యాధికారం సాధిస్తాము," అని పేర్కొన్నారు. వేములవాడ రాష్ట్ర బీసీ సాధికారిక సంఘం కార్యాలయం రెండవ తెలంగాణ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక సంస్థల అధికారులతో కలిసి అన్ని జిల్లాల్లో సాధికార సంఘం నియోజకవర్గ కమిటీలను పూర్తి చేయాలని, స్థానిక సంస్థల్లో మన సాధికార సంఘం ప్రాధాన్యతను గుర్తించాల్సిన అవసరం ఉందని కోరారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ వ్యవసాయ కమిషన్ ఘన నివాళులు





హైదరాబాద్, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్‌లోని బి.ఆర్.కె భవనంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మరియు వ్యవసాయ కమిషన్ సభ్యులు ఎస్.రాములు నాయక్, కేవీయన్ రెడ్డి రైతుల సమక్షంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేవీయన్ రెడ్డి మాట్లాడుతూ, "భారతదేశం యొక్క 14వ ప్రధానమంత్రి అయిన డాక్టర్ మన్మోహన్ సింగ్ అద్భుతమైన అభివృద్ధి మరియు అభివృద్ధికి అధ్యక్షత వహించారు. ఆయన నాయకత్వంలో అనేక సంస్కరణలకు రూపకల్పన జరిగింది. ఉదాహరణకు గ్రామీణ ఉపాధి హామీ పథకము ఆయన చలువే. 2000 సంవత్సరంలో ఆర్థిక సంక్షోభ సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడంలో కీలకపాత్ర వహించారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి. ఆయన లేని లోటు భారతదేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు," అని వివరించారు.

## షాద్ నగర్ చౌరస్తా, ఎలికట్ట చౌరస్తా లో వాహనాలను తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీసులు

-వాహనాలు తనిఖీ చేసిన శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం
-ట్రాఫిక్ ఏసీబీ నాగభూషణంతోపాటు షాద్ నగర్ ఎస్సై రవీందర్ నాయక్






షాద్ నగర్,27 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు ఈ రోజు షాద్ నగర్ చౌరస్తాలో మరియు ఎలికట్ట చౌరస్తాలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో శంషాబాద్ ఏసీపి నాగభూషణం పాల్గొనగా షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్సై రవీందర్ నాయక్ మరియు ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో ముమ్మురు తనిఖీలు నిర్వహించగా మైనర్ కేసెస్ -05, విత్‌ఔట్ లైసెన్స్ -10, డ్రంక్ అండ్ డ్రైవ్ -10, ఆపోజిట్ డ్రైవింగ్ కేసెస్ -43, సిగ్నల్ జంపింగ్-10, త్రిబుల్ రైడింగ్-5, సెల్ఫోన్ డ్రైవిగ్ -03, అనాథరైజడ్ పార్కింగ్ -40 కేసులు బుక్ చేసినట్టు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారందరూ పై కేసులు బుక్ చేసి ఒకవేళ తమ పరిధిలో గల సెక్షన్ల వలన వీలైతే ఫైన్లు విధించి లేనియెడల కోర్టుకు తరలించనునట్టు షాద్ నగర్ పట్టణ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా షాద్నగర్ ట్రాఫిక్ పోలీసులు మైనర్ పిల్లలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, తల్లిదండ్రులు కూడా డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, వాహనాలు నడిపే వాళ్ళు ఇష్టారాజ్యంగా వాహనాలు నడపకూడదని, మందు తాగి వాహనాలు నడపవద్దని, ఓవర్ స్పీడ్ లో వాహనాలు నడిపి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని, ఇలా చేసిన ఎడల షాద్నగర్ ట్రాఫిక్ పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటారని షాద్నగర్ పట్టణ ప్రజలకు సూచించారు. ఈ రకమైన చట్టపరమైన చర్యలు ఉల్లంఘించిన యెడల ట్రాఫిక్ పోలీసులు తీసుకొనబోవు చర్యలకు, చట్టాలకు ప్రజలే తమ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు



వెల్దండ, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు శానవాజ్ ఖాన్, ఎజస్ గోరేటి, శ్రీనివాసులు, రవి, బాలు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ ప్రత్యేక పాత్ర పోషించారు

-భారతదేశ ఆర్థిక అసమాన్యుడు అస్తమించడం దేశానికి తీరని లోటు
-వనపర్తి ఏం ఎల్ ఎ మేఘా రెడ్డి



వనపర్తి,27 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రత్యేక రాష్ట్ర బిల్లును ఆమోదింపజేసిన ఆర్థిక అసమాన్యుడుఅని,భారతదేశ ఆర్థిక స్థిరత్వం కోసం ఎన్నో మహత్తరమైన పథకాలను రూపొందించిన మన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హస్తమయం దేశానికి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. 2004 నుంచి 2014 వరకు భారతదేశ ప్రధానిగా33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందినట్లు వచ్చిన వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఎన్నో ఆర్థిక సంస్కరణలు, చేపట్టి భారతదేశ అభ్యున్నతికి, దేశ ఆర్థిక పురోగతికి నిబద్ధతగా పాటుబడిన గొప్ప నాయకుడని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ మాదాపూర్ లో తన వ్యక్తిగత కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# తెలంగాణ జానపద గళం బుడిగే ఎల్లం

## –పాటల కోసం పుట్టిన ప్రతిభ



హైదరాబాద్, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ ఉద్యమంలో తన గళంతో ప్రజల గుండెల్లో స్థానం దక్కించుకున్న బుడిగే ఎల్లం (చిన్న ఫోక్ సింగర్) ఇప్పుడు తన ప్రతిభను మరింత విస్తరించాలని కలలు కంటున్నారు. జానపద గాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిన ఆయన, తెలంగాణ కళాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ సహాయం మరియు సినిమా పరిశ్రమలో అవకాశాలు కోరుతున్నారు. ఈ నేపథ్యాన్ని వివరించేందుకు బుడిగే ఎల్లం తో మేము ప్రత్యేకంగా మాట్లాడాం.

**ఇంటర్వ్యూ: బుడిగే ఎల్లం (చిన్న ఫోక్ సింగర్)**

**1. మీ ప్రస్థానం ఎక్కడి నుండి ప్రారంభమైంది?**
**జవాబు:**"నా గానం తెలంగాణ ఉద్యమంలో మొదలైంది. ఉద్యమ గీతాలు పాడుతూ ప్రజలలో చైతన్యాన్ని కలిగించడమే నా కర్తవ్యంగా భావించాను."

**2. మీకు జానపద గీతాలపై అభిరుచి ఎలా ఏర్పడింది?**
**జవాబు:** "తెలంగాణ ఉద్యమ కాలంలో పాటల ద్వారా సామాజిక సమస్యలను ముందుకు తెచ్చే ప్రయత్నం చేశాను. నా పాటలు వినేవారు ఇచ్చిన ఆదరణ వల్లే నా అభిరుచి మరింత గాఢమైంది."

**3. మీకు గురువుగా ఎవరు మార్గనిర్దేశం చేశారు?**
**జవాబు:** "మా పెద్దనాన్న కొడుకు దప్పు స్వామి నా ప్రేరణ. ఆయన నుంచి నేర్చుకున్న జానపద కళే నా జీవితం."

**4. సినిమాల్లో పాటలు పాడటం లేదా నటనపై ఆసక్తి ఉందా?**
**జవాబు:** "సినిమాల్లో పాటలు పాడటం మాత్రమే కాదు, నటించడంలో కూడా నాకు ఆసక్తి ఉంది. సినిమాలు ప్రజలను చేరువగా అంటాయి కాబట్టి, నా గానం ద్వారా ఇంకా ఎక్కువ మందిని చేరుకోవాలని కోరుకుంటున్నాను."

**5. మీ ప్రయాణంలో ముఖ్యమైన క్షణాలు ఏవి?**
**జవాబు:** "ప్రతి వేదిక నాకు ప్రత్యేకం. కానీ ఉద్యమ సమయంలో ప్రజలు నా పాటలతో గళం కలిపిన దృశ్యాలు నా జీవితంలో చిరస్మరణీయంగా మిగిలాయి."

**6. మీ అభిమానులకు, తెలంగాణ ప్రభుత్వానికి సందేశం ఏమిటి?**
**జవాబు:** "తెలంగాణ జానపద కళలు మా గర్వకారణం. ఇలాంటి కళాకారులకు సరైన గుర్తింపు రావాలి. ప్రజల ఆదరణతో పాటు, ప్రభుత్వం కూడా మనలాంటి ప్రతిభాశాలులను ప్రోత్సహించాలి."

**తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు కు ప్రశ్నలు**

తెలంగాణలో జానపద గాయకులు, సామాజిక సమస్యలపై పాటలు పాడే కళాకారులు వెనుకబడినట్లు కనిపిస్తోంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు ను ఈ క్రమంలో ప్రశ్నించాలి:
మీది ప్రతిభను గుర్తించే ప్రోత్సాహక విధానమా, లేక కొన్ని కుటుంబాల కోసం మాత్రమే సమర్పణమా?
100 కోట్ల రూపాయల రెమ్యునరేషన్ తీసుకునే సెలబ్రిటీలకు మాత్రమే మద్దతా, లేక బుడిగే ఎల్లం వంటి అసలైన ప్రజాప్రతినిధులకు కూడా అవకాశమా?
కొత్త ప్రతిభను ఆహ్వానించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టే యోచన ఉందా?
తెలంగాణ జానపద గీతాలపై ఆధారపడిన సినిమాలు నిర్మించేందుకు మీ ప్రణాళికలు ఏమిటి?

**ప్రభుత్వానికి మరియు పరిశ్రమకు సూచనలు**

బుడిగే ఎల్లం వంటి కళాకారులను ప్రత్యేక గుర్తింపు పొందేలా చర్యలు తీసుకోవాలి.
తెలంగాణ కళలను ప్రతిబింబించే సినిమాలకు ప్రోత్సాహక నిధులు ఏర్పాటు చేయాలి.
ప్రతిభను ప్రోత్సహించేందుకు నూతన కళాకారుల వేదికలు రూపొందించాలి.
సినీ పరిశ్రమలో సమర్థమైన కొత్త గాయకులు, నటుల కోసం విభజనాత్మక ప్రక్రియ అమలు చేయాలి.
తెలంగాణ జానపద కళల ప్రాధాన్యతను ప్రపంచానికి తెలియజేయాలంటే, బుడిగే ఎల్లం వంటి ప్రతిభాశాలి కళాకారులకు గుర్తింపు ఇవ్వాలి. టాలీవుడ్ చిత్ర పరిశ్రమ బుడిగే ఎల్లం కష్టాలను, కలలను గౌరవించి, వారికి సరైన వేదికను అందించాలి. తెలంగాణ సాంస్కృతిక సంపదకు బుడిగే ఎల్లం గొంతు నిజమైన చిహ్నం అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



నాగర్ కర్నూల్, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నాగర్ కర్నూల్ జిల్లా మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగారెడ్డి కొన్ని రోజుల క్రితం మరణించారు. ఈరోజు వారి నివాసంలో నేరెళ్ల పెల్లిలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల పాలకుర్తి రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మధుసూదన్ రెడ్డి, యువ నాయకులు జంగిలి ఆనంద్, జోగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాదిలో 4 గ్రహణాలు.. భారత్లో ఒక్కటే!



హైదరాబాద్, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వచ్చే ఏడాదిలో 4 గ్రహణాలు ఏర్పడనున్నాయని జివాజీ అబ్జర్వేటరీ సూపరింటెండెంట్ డా. రాజేంద్ర ప్రకాశ్ గుప్తా వెల్లడించారు. 2 సూర్య గ్రహణాలు, 2 చంద్రగ్రహణాలు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. అయితే భారత్లో కేవలం ఒక్కటే కనిపిస్తుందని తెలిపారు. 'సెప్టెంబరు 7 లేదా 8న ఏర్పడే చంద్రగ్రహణాన్ని భారత ప్రజలు వీక్షించే అవకాశం ఉంది," అని డా. రాజేంద్ర ప్రకాశ్ గుప్తా తెలిపారు.

## పుట్ట రామస్వామి కుటుంబాన్ని పరామర్శించిన మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వెల్దండ మండల కేంద్రంలో పుట్ట రామస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, గుద్దటి కిష్టాలు, కాషార వెంకటయ్య, మల్లయ్య, పుట్ట యాదయ్య, నాగార్జున, మల్లేష్, భయ్యా సాయి తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ముగిసిన ధర్మశాస్త్ర మాహాపడి పూజ



వనపర్తి,27 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
మండల పూజ సందర్భంగా అయ్యప్పస్వామి దేవాలయం రాజానగరం నందు పదూనెట్టాంబడి పూజ భక్తుల పారవశ్యం,స్వాముల శరాణాలతో అత్యంత వైభవంగా ముగిసిన ధర్మశాస్త్ర మాహాపడి పూజ. మండల పూజ సందర్భంగా అయ్యప్పస్వామిదేవాలయం రాజానగరంనందు పదూనెట్టాంబడి పూజ భక్తుల పారవశ్యం,స్వాముల శరాణాలతో అత్యంతవైభంగా ముగిసింది. రావులచంద్రశేఖర్ రెడ్డి సహకారముతో నందిమల్లశారద అశోక్ దంపతులు పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,రాబోయే నూతన సంవత్సరం అందరికీ శుభంగా ఉండాలని కోరుకుంటూ అత్యంత భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తుల నృత్యాల,పాటలతో స్వామిని కొలుస్తూ నందిమల్ల.అశోక్ గురుస్వామి మరియుకన్నేస్వామి సత్యం పడివెలిగించి స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలుఅందజేశారు. అనంతరం ఆలయకమిటి ఆధ్వర్యములో భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నగేష్,గట్టు.వెంకన్న,ప్రధాన అర్చకులు రమేష్ శర్మ గురుస్వాములు ముత్తుకృష్ణ, నరేందర్,కృష్ణ సాగర్, నందిమల్లఅశోక్, బీచుపపల్లి యాదవ్,వెంకటేష్,నాగరాజు,చీర్లజనార్ధన్ సాగర్,గాయకులు అనిల్ స్వామి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ ని దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది

### -మండ్ల దేవన్న నాయుడు



వనపర్తి,27 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
భారతమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఉద్యమకారుల ఫోరంజిల్లా ప్రధాన కార్యదర్శి , కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగారు దేశ ప్రజలు జీవితాలను మెరుగు పరిచేందుకు విశేష కృషి చేశారు అని అన్నారు తెలుగు ప్రజలతో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ఆవిర్భావం జరిగింది. 2009 –2014 మధ్య కాలంలో తెలంగాణ కోసం ప్రతీ అడుగు మన్మోహన్ ఆచి తూచి వేసారు. ఏపీ ఎంపీల రాజీనామాల హెచ్చరికలు .. రాజకీయ ఒత్తిళ్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. సోనియా నిర్ణయం అమలు వెనుక మన్మోహన్ నేర్పు ఎంతో ఉంది. బిల్లు రూపకల్పనలో నాడు ప్రధానిగా మన్మోహన్ కీలక భూమిక పోషించారు. అని కొనియాడారు.

## సచిన్ టెండూల్కర్కు అరుదైన అవకాశం




ముంబై, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్కు అరుదైన అవకాశం లభించింది. ప్రతిష్ఠాత్మక మెల్బోర్న్ క్రికెట్ క్లబ్ (ఎంసిసి)లో గౌరవ సభ్యునిగా సచిన్‌కు చోటు దక్కింది. ఈ విషయాన్ని ఎంసిసి తన ట్విట్టర్ ఖాతా ద్వారా వెల్లడించింది.
"క్రికెట్‌కు అత్యుత్తమ సేవలు అందించిన సచిన్, ఎంసిసిలో భాగమైనందుకు ఎంతో గర్వంగా ఉంది. సచిన్ ఈ నిర్ణయాన్ని స్వాగతించారు," అని ఎంసిసి తన ట్వీట్‌లో పేర్కొంది. టెండూల్కర్, ఎంసిజిలో 5 టెస్టులు ఆడారు, 58.69 స్ట్రైక్ రేట్తో 449 పరుగులు చేశారని ఎంసిసి తెలిపింది.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల గోలి శ్రీనివాస్ రెడ్డి సంతాపం



వెల్దండ, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, "భారతదేశానికి, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు," అని అన్నారు. "మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక గొప్ప మానవతవాదిని, గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయింది," అని గోలి శ్రీనివాసరెడ్డి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పోషించిన పాత్ర అమోఘమని, తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని గుర్తు చేశారు. "మన్మోహన్ సింగ్ జీవితము నేటితరం నాయకులకు ఆదర్శప్రాయం," అని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలకు పెద్ద పీట వేసిన మహోన్నతుడు భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ వివరించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నాయకుడు కె.ప్రసాద్ రెడ్డి



జహీరాబాద్ డిసెంబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
జహీరాబాద్: గురువారం రాత్రి హైదరాబాద్ లోని బండ్లగూడ ఓఆర్ ప్యాలేస్ లో జరిగిన కోహీర్ కు చెందిన – ఆర్కె ట్రాన్స్పోర్ట్ ఓనర్ ఎండి.రహేమత్ అలీ,కూతురు మాజీ ఎంపీపీ ఎండి.షౌకత్ అలీ,మేన కోడలి వివాహ వేడుకలో పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నాయకుడు కె.ప్రసాద్ రెడ్డి,హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోహీర్ మండల మాజీ వైస్ ఎంపీపీ ఎండి.షాకీర్ అలీ,సాజిద్,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులు గా 'నాగబాబు, పల్లా'.! జనవరి 8న ప్రమాణస్వీకారం.!!



**అమరావతి, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఏపీ కేబినెట్ పునర్ వ్యవస్థీకరణకు సీఎం చంద్రబాబు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఏపీ కేబినెట్లో 'ఒకే ఒక్క' మంత్రి పదవి ఖాళీగా ఉంది. దీన్ని నాగబాబు కు ఇవ్వడానికి చంద్రబాబు ఇప్పటికే నిర్ణయించారు. మరో పదవిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వడానికి చంద్రబాబు సిద్ధమవుతున్నారు. కేబినెట్లో ఉన్న మంత్రుల్లో అంచనాలను అందుకోని ఇద్దరిపై వేటు పడనున్నట్లు తెలుస్తోంది. వారిలో వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణ తర్వాత, ఏపీ ను అగ్రస్థానంలో నిలిపేందుకు, అభివృద్ధిలో వేగంగా పరుగులు తీసేందుకు చంద్రబాబు సమాయత్తం కాబోతున్నారు," అని సమాచారం.

# డ్రైవర్ రహిత మెట్రోరైలు ట్రయల్ రన్



**చెన్నై, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
డ్రైవర్ రహిత మెట్రోరైలు ట్రయల్ రన్ ప్రారంభమైంది. త్వరలో ఈ మెట్రో రైలు ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. చెన్నై మెట్రోరైల్ లిమిటెడ్ (సిఎంఆర్ఎల్) రెండో విడత ప్రాజెక్ట్‌లో డ్రైవర్ రహిత మెట్రో రైళ్లు నడపాలని నిర్ణయించింది. ఈ విషయమై సిఎంఆర్ఎల్ అధికారులు మాట్లాడుతూ, "డ్రైవర్ రహిత మెట్రోరైలు ట్రయల్ రన్ ప్రారంభించాం. గంటకు 10కి.మీ నుంచి 40 కి.మీ వేగంతో తొలివిడత ట్రయల్ రన్ జరుగుతుంది," అని తెలిపారు.

# రాచూరు రోడ్డుకు బీటీ రోడ్డు అవసరం




**వెల్దండ, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రం నుండి రాచూరు గ్రామం వరకు ఎనిమిది కిలోమీటర్లు మట్టి రోడ్డు ఉండడంతో వాహనదారులు వర్షాకాలం వచ్చిందంటే రాచూరు రోడ్డులో పోవాలంటే నరకయాతన తప్పని పరిస్థితి. మట్టి రోడ్డు ఉండడం వలన వర్షాకాలంలో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి మరియు ప్రజలు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని మండల బిజెపి ఉపాధ్యక్షుడు బెక్కేటి సురేష్ రెడ్డి అన్నారు. 'వెల్దండ మండలంలో అన్ని గ్రామాలకు బీటీ రోడ్డు ఉన్న రాచూరు గ్రామానికి మాత్రం కొన్ని సంవత్సరాల నుండి బీటీ రోడ్డు లేకపోవడం ఇబ్బందిగా మారింది," అని ప్రజలు వివరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని రాచూరు గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. బెక్కేటి సురేష్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ విషయం బీజేపీ రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్తాను. రాచూరు గ్రామాల ప్రజలకు న్యాయం చేకూరుస్తాను," అని వివరించారు.

# కల్వకుర్తి అసెంబ్లీలో బీజేపీ సంస్థగత ఎన్నికల సమావేశం




**ఆమనగల్లు, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీజేపీ సంస్థగత మండల ఇన్‌చార్జులు, మండల అధ్యక్షుల సమావేశం ఈరోజు ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ ముఖ్య నాయకులు హాజరై పార్టీ స్థాయి కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, సంస్థగత ఎన్నికల అధికారి శ్రీనివాస్ గౌడ్, నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ చారి తదితరులు పాల్గొన్నారు. సంస్థగత ఎన్నికల విధానాలు, పార్టీ బలాన్ని పెంచేందుకు చేపట్టవలసిన కార్యాచరణ, మండల స్థాయిలో నాయకత్వ శక్తిని పెంపొందించే అంశాలపై చర్చ జరిగింది. గుజ్జల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ, "బీజేపీ అనేది కేవలం ఓ రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం. ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసి పార్టీ బలాన్ని మరింతగా పెంచాలి," అన్నారు. తల్లోజు ఆచారి మాట్లాడుతూ, "బీజేపీ చేపట్టిన కార్యకలాపాలు ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చే విధంగా ఉండాలి. ఇది ప్రతి నాయకుడి బాధ్యత," అన్నారు. ఈ సమావేశం ద్వారా మండల స్థాయి ఇన్‌చార్జులు మరియు మండల అధ్యక్షులు సంస్థగత ఎన్నికల ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సూచనలు అందించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ బలాన్ని మరింతగా పెంచేందుకు దోహదం చేయనున్నాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు చేరువయ్యే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

# రెండు సిమ్‌లు వాడేవారికి గుడ్‌న్యూస్.!
# టెలికాం కంపెనీలకు ట్రాయ్ తాజా ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
టెలికం కంపెనీలకు టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) కీలక ఆదేశాలు ఇచ్చింది. వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ప్లాన్‌లు తీసుకురావాలని కంపెనీలను ట్రాయ్ ఆదేశించింది. జియో, ఎయిర్ టెల్, వోడాఫోన్ ఇండియా, బీఎస్ఎన్ఎల్ సంస్థలకు స్పెషల్ టారిఫ్ వోచర్లు తీసుకురావాలని ట్రాయ్ సూచించింది. వాడుకున్న సేవలకు మాత్రమే చెల్లించే వెసులుబాటు వినియోగదారులకు లభిస్తుందని ట్రాయ్ తెలిపింది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఫీచర్ ఫోన్ యూజర్లు, వృద్ధులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించింది. ప్రస్తుతం అన్ని టెలికాం కంపెనీలు వాయిస్, ఎస్సెమ్మెస్‌తో పాటు డేటా కలగలిపిన ప్లాన్‌లు అందిస్తున్నాయి. దీని వల్ల కస్టమర్లు నెలకు దాదాపు రూ.200 చెల్లించాల్సి వస్తోంది. ఫీచర్ ఫోన్ వినియోగదారులకు డేటా అవసరం లేకపోయినా, డేటాతో కూడిన వోచర్‌ను రీచార్జి చేసుకోవాల్సి వస్తోంది. మరో వైపు స్మార్ట్ ఫోన్‌లో రెండు సిమ్ కార్డులు వాడే వారు కూడా రెండో సిమ్‌కు డేటాతో కూడిన రీచార్జి చేస్తూ అదనపు ఖర్చు భరిస్తున్నారు. ట్రాయ్ తాజా ఆదేశాలతో తక్కువ ధరలతో ప్యాక్స్ అందుబాటులోకి రావడం వల్ల వారికి ఇబ్బందులు తొలగిపోనున్నాయి. అంతేకాకుండా, స్పెషల్ టారిఫ్ వోచర్లు, కాంబో వోచర్ల ప్రస్తుత కాలపరిమితిని 90 రోజుల నుంచి 365 రోజులకు ట్రాయ్ పెంచింది. దీని వల్ల పదేపదే రీఛార్జి చేసుకునే ఇబ్బందులు తప్పనుండనున్నాయి. తక్కువ కాలవ్యవధి కలిగిన ప్యాక్‌లను కూడా అందించాలని టెలికం కంపెనీలకు ట్రాయ్ సూచించింది.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

**వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్**



**హైదరాబాద్,27 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక
సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర కార్యానిర్వాహాక అధ్యక్షులుగా ఎన్నికైన చింతల రాఘవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్ ,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాదగోని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ సభ్యులు కే.ఆర్.దీవకొండలతో కలిసి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు...



**హైదరాబాద్, డిసెంబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గొప్ప ఆర్థిక సంస్కర్త, మేధావి దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీ.రామారావు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, విప్ దీవకొండ దామోదర్ రావులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఘటించారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న వారు మన్మోహన్ సింగ్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించారు. ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి, పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అధ్యాపకుడిగా, ఆర్థిక సలహాదారుగా, యూజీసీ చైర్మన్ గా, ఆర్బీఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి ఎనలేని సేవల్ని స్మరించుకున్నారు. దివంగత మాజీ ప్రధాని సింగ్ సతీమణి గురుశరణ్ కౌర్,ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను కేటీఆర్, సురేష్ రెడ్డి,రవిచంద్ర, దామోదర్ రావులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బిజినెస్

## భద్రత బలోపేతం.. రికార్డు ప్రయాణాలు.. గ్లోబల్ హబ్‌గా పౌర విమానయానం..!




కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం, మెరుగైన వసతులు, అంతర్జాతీయ ఏవియేషన్ హబ్స్ అభివృద్ధితో దేశీయ పౌర విమానయాన రంగం 2024లో గణనీయ పురోగతి సాధించింది. పౌర విమానయాన రంగం అభివృద్ధికి కేంద్ర విధానాలు సహాయకారిగా నిలిచాయి. తద్వారా దేశవ్యాప్తంగా భారతీయులు తమకు నచ్చిన క్షేత్రాలకు విమానయానం చేసేందుకు డిమాండ్ పెరిగింది. దేశంలో తొలిసారి ఒక్కరోజే ఐదు లక్షల మంది విమాన ప్రయాణం చేసిన రికార్డు నమోదైంది. నవంబర్ 17న దేశవ్యాప్తంగా 5,05,412 మంది ప్రయాణికులు విమానాల్లో పర్యటించారు. 3100కి పైగా విమానాలు ఐదు లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చడంతో భారత్.. గ్లోబల్ ఏవియేషన్ హబ్ గా అవతరిస్తోందనడానికి నిదర్శనంగా నిలుస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరలో మొత్తం 15 శాతం విమాన ప్రయాణికులు పెరిగారు. ఈ ఏడాది 37.6 కోట్ల మంది ప్రయాణికులు భారత విమానాశ్రయాల మీదుగా ప్రయాణించారు. తద్వారా ప్రపంచంలోకెల్లా మూడో అతిపెద్ద విమానయాన రంగంగా నిలిచింది. నవంబర్ నెలలో 999 బాంబు బెదిరింపు కాల్స్ లేదా మెసేజ్ లు వచ్చాయి. బాంబు బెదిరింపు కాల్స్, మెసేజీలపై జనవరి నుంచి నవంబర్ మధ్య 256 కేసులు నమోదైతే, అక్టోబర్ 14- నవంబర్ 14 మధ్య 163 కేసులు నమోదు కాగా, 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు

## ఈ స్కూటర్లకు డ్రైవింగ్ లైసెన్స్ అక్కర్లేదంతే..! ది బెస్ట్ స్కూటర్స్ ఇవే..!




ఒకినావా ఆర్30 స్కూటర్ లో 1.25 కేడబ్ల్యూహెచ్ లిథియం - అయాన్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. దీన్ని చార్జింగ్ చేయడానికి 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. ఒక్కసారి చార్జింగ్ చేస్తే సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ఈ స్కూటర్ రూ.61,998కి అందుబాటులో ఉంది.ఒకినావా లైట్ ఎలక్ట్రిక్ స్కూటర్ మన దేశంలో రూ.74,999కి అందుబాటులో ఉంది. దీనిలో1.25 కేడబ్ల్యూ రిమూవబుల్ లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్ అమర్చారు. పూర్తిస్థాయిలో బ్యాటరీని చార్జింగ్ చేయడానికి 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. సుమారు 60 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ఎక్కువ దూరం ప్రయాణం చేసేవారికి డెల్టిక్ డ్రిక్స్ స్కూటర్ చాలా బాగుంటుంది. దీన్ని ఒక్కసారి చార్జింగ్ చేస్తే 70 నుంచి 100 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనిలో 1.58 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. ఈ స్కూటర్ రూ.58,490 నుంచి రూ.84,990 ధరకు మార్కెట్ లో అందుబాటులో ఉంది.హీరో ఎడ్డీ స్కూటర్ లో 30 ఏహెచ్ బ్యాటర్ ప్యాక్ ను ఏర్పాటు చేశారు. దీన్ని పూర్తిగా చార్జింగ్ చేయడానికి 4 నుంచి ఐదు గంటల సమయం పడుతుంది. దాదాపు 85 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 25 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. ఈ స్కూటర్ రూ.72 వేలకు అందుబాటులో ఉంది.అధిక రేంజ్ కోరుకునే వారికి కొమాకి ఎక్స్ జీటీ కేఎం స్కూటర్ చక్కగా సరిపోతుంది. ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 85 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ఈ స్కూటర్ రూ.56,890 నుంచి రూ.93,045 మధ్య అందుబాటులో ఉంది

## శీయ మార్కెట్లోకి హెూండా యూనికార్న్ 2025.. రూ.1.19 లక్షలకు లభ్యం..!



ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హెూండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) దేశీయ మార్కెట్లో హెూండా యూనికార్న్ 2025 ఆవిష్కరించింది. దీని ధర రూ.1,19,481 (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఓబీడీ2బీ కంప్లియంట్ ఇంజిన్, అదనపు ఫీచర్లతో ఈ మోటారు సైకిల్ అప్ డేట్ చేశారు. హెూండా యూనీకార్న్ 2025 మోటారు సైకిల్ 162.71సీసీ, సింగిల్ సిలిండర్, ఫ్యుయల్ - ఇంజెక్టెడ్ ఇంజిన్ తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 13 హెచ్పీ విద్యుత్, 14.58 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ గేర్ బాక్స్ తో రూపుదిద్దుకున్నదీ బైక్.ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హెూండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) దేశీయ మార్కెట్లో హెూండా యూనికార్న్ 2025 ఆవిష్కరించింది. దీని ధర రూ.1,19,481 (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఓబీడీ2బీ కంప్లియంట్ ఇంజిన్, అదనపు ఫీచర్లతో ఈ మోటారు సైకిల్ అప్ డేట్ చేశారు. హెూండా యూనీకార్న్ 2025 మోటారు సైకిల్ 162.71సీసీ, సింగిల్ సిలిండర్, ఫ్యుయల్ - ఇంజెక్టెడ్ ఇంజిన్ తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 13 హెచ్పీ విద్యుత్, 14.58 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ గేర్ బాక్స్ తో రూపుదిద్దుకున్నదీ బైక్.

# స్పోర్ట్స్

## జైస్వాల్, కోహ్లీ, ఆకాశ్ ఔట్.. ఇండియా 164/5




మెల్‌బోర్న్ టెస్టు రెండో రోజు మూడవ సెషన్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. ఆఖరి క్షణాల్లో వరుసగా ఇండియా మూడు వికెట్లను కోల్పోయింది. హాఫ్ సెంచరీ చేసిన జైస్వాల్ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో కోహ్లీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 153 రన్స్‌కు రెండు వికెట్లు కోల్పోయి.. స్థిరంగా ఆడుతున్నట్లు కనిపించిన ఇండియా అకస్మాత్తుగా మరో రెండు వికెట్లను చేజార్చుకున్నది. నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ కూడా పెవిలియన్ బాటపట్టాడు. 13 బంతులు ఆడిన అతను డకౌట్ అయ్యాడు. ప్రస్తుతం పంత్, జడేజా క్రీజ్‌లో ఉన్నారు.మూడవ వికెట్‌కు కోహ్లీ, జైస్వాల్ మధ్య 102 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. జైస్వాల్ రనౌట్ అయిన కొన్ని బంతుల తేడాలోనే కోహ్లీ ఔటయ్యాడు. జైస్వాల్ 82, కోహ్లీ 36 రన్స్ చేసి నిష్క్రమించారు. నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్ దీప్ డకౌట్ అయ్యాడు. బోలాండ్ అతన్ని ఔట్ చేశాడు. టీ బ్రేక్‌కు ముందు రాహుల్, రోహిత్ ఔటయ్యారు. ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 474 రన్స్ స్కోర్ చేసిన విషయం తెలిసిందే. దీంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి.. ఇండియా 5 వికెట్ల నష్టానికి 164 రన్స్ చేసింది. పంత్ 6, జడేజా 4 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

## మన్మోహన్ సింగ్‌కు టీమ్‌ఇండియా ఘన నివాళి..

### నల్ల బ్యాండ్‌లతో బరిలోకి




భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నారు. ప్రస్తుతం మెల్‌బోర్న్‌లో ఉన్న భారత క్రికెట్ జట్టు సైతం మన్మోహన్‌కు నివాళులర్పించింది.ఆయన గౌరవార్థం మెల్‌బోర్న్ టెస్ట్‌లో రెండో రోజు టీమ్ ఇండియా ఆటగాళ్లంతా చేతికి నల్లబ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. ఈ మేరకు ఆటగాళ్లు నల్ల బ్యాండ్‌లతో ఉన్న ఫొటోలను బీసీసీఐ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ రెండో రోజు టీమ్ ఇండియా రెండు వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసింది. ఓపెనర్ జైశ్వాల్ ఆఫ్ సెంచరీ చేశారు. ఆస్ట్రేలియా 474 రన్స్‌కు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది.

## విరాట్ కోహ్లీకి క్షమాపణ చెప్పిన కెర్రీ ఒకీఫ్




విరాట్ కోహ్లీని 'అహంకారి' అని వ్యాఖ్యానించినందుకు ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ కెర్రీ ఒకీఫ్ క్షమాపణలు చెప్పాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో బాక్సింగ్ డే టెస్ట్ మొదటి రోజున ఆస్ట్రేలియా తరఫున మొదటి మ్యాచ్ ఆడుతున్న సామ్ కాన్ స్టాస్ ను కోహ్లీ ఢీకొట్టడంపై అభ్యంతరం తెలిపిన ఒకీఫ్ అనుచితమైన పదాలను ఉపయోగించాడు. ఆస్ట్రేలియా మాజీ లెగ్ స్పిన్నర్, "కోహ్లీ తన కెరీర్ మొత్తాన్ని అహంకారంతో నిర్మించుకున్నాడు" అని విమర్శించాడు. 75 ఏళ్ల అతను తన తప్పును గ్రహించి టెస్ట్ మ్యాచ్ 2వ రోజు క్షమాపణలు చెప్పాడు. "విరాట్ కోహ్లీ ప్రవర్తనను అహంకారం అని పిలిచినందుకు నేను క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. నేను అలా అనకూడదు. అతను తనలాగే మరొక ఆటగాడు అహంకారం చూపడం చూసినప్పుడు అతను ఒకింత చిరాకు పడ్డాడు" అని ఒకీఫ్ పేర్కొన్నాడు. ఒకీఫ్ 1971 నుంచి 1977 మధ్య ఆస్ట్రేలియా తరఫున 24 టెస్టులు, రెండు వన్డేలు ఆడాడు. కాగా మెల్ బోర్న్ టెస్ట్ లో విరాట్ కోహ్లీ ఆసీస్ ఆటగాడు సామ్ కాన్ స్టాస్ ఢీకొట్టిన సంగతి తెలిసిందే. ఐసీసీ ప్రవర్తనా నియమావళి లెవల్ 1ను ఉల్లంఘించినందుకు కోహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించారు. అతను %×జజ% ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12ను ఉల్లంఘించినట్లు గుర్తించారు. విరాట్ కోహ్లీ ప్రవర్తనపై ఆసీస్ మాజీ ఆటగాళ్లు మండిపడ్డారు. ఈ వివాదం పై కాన్ స్టాస్ స్పందించాడు. తాము ఇద్దరం కాస్త భావోద్వేగానికి గురయ్యామని చెప్పాడు. విరాట్ వస్తున్నట్లు తాను గమనించలేదని పేర్కొన్నాడు. గ్లవ్స్‌ను సరిచేసుకునే పనిలో ఉండగా ఇది జరిగిందని తెలిపాడు. కాగా మెల్ బోర్న్ టెస్ట్ లో ఇండియా పీకల్లోతు కష్టాల్లోకి వెళ్లింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా 5 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 82 పరుగులు చేశాడు. అతను రన్ ఔట్ అయ్యాడు. విరాట్ కోహ్లీ 36 పరుగులు చేయగా.. కేఎల్ రాహుల్ 24, రోహిత్ శర్మ 3 పరుగులే చేశాడు. ప్రస్తుతం క్రీజ్ లో రిషబ్ పంత్, రవింద్ర జడేజా ఉన్నారు. భారత్ 310 పరుగుల వెనుకంజలో ఉంది.